# పర్యాటక రంగానికి పెద్దపీట

- రూ.12 కోట్లతో టూరిజం హోటల్ నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్‌అర్బన్ : హరిత టూరిజం హోటల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 5 : ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ గెస్ట్ హౌస్ ప్రాంతంలో రూ.12 కోట్ల నిధులతో చేపట్టనున్న హరిత టూరిజం హోటల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యాటక రంగానికి పెట్టింది పేరు అని పేర్కొన్నారు. నిర్మల్ చుట్టూ బాసర సరస్వతీ దేవాలయం, కడెం ప్రాజెక్టు, కవ్వాల్ అభయారణ్యం, జలపాతాలు ఉన్నాయని, సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తున్నారని పేర్కొన్నారు. టురిజం హోటల్‌లో 27 గదులు, 400 మందికి అనువుగా బంకెట్ హాల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ సుబాష్ రావు, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, పాకాల రాంచందర్, నాయకులు కోటగిరి అశోక్, గండ్రత్ రమణ, అనిల్, రిజ్వాన్ పాల్గొన్నారు.

**పుస్తకం ఆవిష్కరణ..**

నిర్మల్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ కవి బొందిడి పురుషోత్తం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జీవన, రాజకీయ ప్రస్థానం. నిర్మల వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ రచించిన అర్ధ శత క కావ్యాన్ని గురువారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవులు పత్తి శివప్రసాద్, నేరెళ్ల హనుమంతు, గజ్జారం తదితరులు పాల్గొన్నారు.

**రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు**

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 5 : నిర్మల్‌లోని రూ.200 కోట్ల నిధులతో త్వరలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్మల్‌లోని ప్రియదర్శిని నగర్– సాగర్ కాలనీలో రూ.10 లక్షల నిధులతో సబ్బండ కులాల సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నిర్మిస్తున్నామని, దాదాపు 1000 మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసిన సీఎం కేసీఆర్ మరో సారి టికెట్ ఇచ్చారని అభివృద్ధికే పట్టం కట్టాలని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేంద ర్, పాకాల రాంచందర్, కౌన్సిలర్లు సలీం, చాహుస్, నాయకులు గండ్రత్ రమణ, కాలనీ సభ్యులు కూన రమేశ్, శరత్ రెడ్డి పాల్గొన్నారు.

**అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం**

నిర్మల్ టౌన్, అక్టోబర్ 5 : అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని అటవీ, పర్యా వరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరే ట్ సమీకృత భవనంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన 56 మందికి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నా కల్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీ శ్రీనివాస్, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్లు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

**15 నుంచి దేవీ నవరాత్రోత్సవాలు**

బాసర, అక్టోబర్ 5 : బాసర సరస్వతీ అమ్మ వారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వ హించే దేవీ నవరాత్రోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గురువారం దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శరత్‌పాఠక్, ఈవో విజయ రామారావు, వైదిక బృందంతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. దేవీ నవరాత్రోత్సవాలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.



బాసర : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, అధికారులు

**బోటింగ్‌తో ఆహ్లాదకరం**

సారంగాపూర్, అక్టోబర్ 5 : పార్కులో బోటింగ్‌తో పిల్లలకు ఆహ్లాదకరంగా ఉంటుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గండిరామన్న ఆర్బన్ పార్కులో ఏర్పాటు చేసిన టూ సీటర్, ఫోర్ సీటర్ బోటింగ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్కులు పెద్దలు, చిన్నారులకు ఆహ్లాదాన్ని పంచుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో సీసీఎఫ్ సర్వాన్, డీఎఫ్‌వో రామకృష్ణ, ఎఫ్ఆర్వో జైపాల్‌రెడ్డి, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాసర : బతుకమ్మ చీరెలు అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు

# కేసీఆర్ అందరి బాంధవుడు

- ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- బాసరలో ఇండ్ల పట్టాల అందజేత
- పలు చోట్ల బతుకమ్మ చీరెలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

బాసర, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ అందరి బాంధవుడు అని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం బాసరలో జీవో నెంబర్ 58 ప్రకారం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అదే విధంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను దేశానికే దిక్సూచిగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్నదని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణను సస్యశ్యామలంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సుమారు రూ. లక్ష 50 వేలతో కూడిన కేసీఆర్ కిట్స్‌ను సీఎం కేసీఆర్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జీవో నంబర్ 58 ప్రకారం బాసర మండలంలోని 40కి పైగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు. మరోసారి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ సునీతాబాయి విశ్వనాథ్ పాటిల్, వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్‌రావు, సర్పంచ్‌లు దీపక్, అమృత్, దేవేందర్, జీ సాయినాథ్, ఎస్ దిగంబర్, ఎస్ మాధవ్ రావు, కే శివాజీ, మండల యువజన అధ్యక్షుడు ఆకాశ్, మండల ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సంక్షేమానికి సర్కారు పెద్దపీట**

ముథోల్, అక్టోబర్ 5 : ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరెలు, యువకులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడ బిడ్డలకు కానుకగా సీఎం కేసీఆర్ చీరెలు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను నాయకులు, ఐకేపీ మహిళలు శాలువాతో ఘనంగా సత్కరించారు. సరస్వతీ నగర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం రూ. 2.50 లక్షల ప్రొసీడింగ్ కాపీని సంఘం సభ్యులకు ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అందజేశారు. ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, ముథోల్ సర్పంచ్ రాజేందర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయ కులు రవీందర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, కోఆప్షన్ మెంబర్ మగ్దూమ్‌తో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారు.**

తానూర్, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో క్రీడా సామగ్రిని పంపిణీ చేసి, రీడింగ్ రూమ్‌ను ప్రారంభించారు. బతుకమ్మ చీరెలను అందించారు. కోలూర్ గ్రామంలో రూ.53 లక్షల వ్యయంతో హెల్త్ సెంటర్, షాదీఖానా, ఎస్సీ, బీసీ కమిటీ హాల్‌కు భూమిపూజ, జౌలా(బీ) గ్రామంలో రూ.16 లక్షలతో మంజూరైన హెల్త్ సబ్ సెంటర్‌కు, సింగన్‌గావ్‌లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులకు భూమిపూజ చేశారు. సర్పంచ్‌లు తాడేవార్ విఠల్, చంద్రకళ శ్రీనివాస్‌రెడ్డి, సాతప్పపటేల్, సత్యనారాయణ్ పటేల్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుగంటి పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, గోవింద్‌పటేల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఎంపీవో మోహన్ సింగ్, ఏపీఎం నారాయణ్‌రెడ్డి, సర్పంచ్‌లు సాయినాథ్, బాలాజీ, అబ్దుల్‌గనీ, ఆనంద్, పుండ్లిక్, ఎంపీటీసీ లక్ష్మణ్ నాయకులు చంద్రశేఖర్, లస్మన్న, సాయినాథ్, కేశవ్, రాములు, లక్ష్మణ్, సూర్యకాంత్‌పవార్, భీంపవార్ పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టండి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- రూ.5 కోట్లతో ఆడిటోరియం, రూ.50 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎదులాపురం, అక్టోబర్ 5 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పనిచేసే ప్రభుత్వానికి, పనిచేసే నాయకుడికి ప్రజలు పట్టంకట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కైలసనగర్‌లో రూ.5 కోట్లతో ఆడిటోరియం, రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుకు ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ యెల్మెల్‌వార్ అర్చన రాంకుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఏర్పాటు చేసిన ఆడిటోరియం శిలఫలాకాన్ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ.. స్థానికంగా ఉంటు అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేస్తూనే ఓట్లు అడుతున్నామని, ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, వార్డు కౌన్సిలర్లు అర్చన రాంకుమార్, భరత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, సీనియర్ నాయకులు యూనుస్ అక్బనీ, సాజిదుద్దీ న్, ధమ్మపాల్, బీ గంగారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు. కమిషన్ పెంచుతూ ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జోగు రామన్నను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు నాంపల్లి వేణుగోపాల్ రేషన్ డీలర్లు వెంకటేశ్, హరిద్ర, రామన్న, కిషన్, సతీశ్, శుక్లంభర్, తదితరులు పాల్గొన్నారు.

**మహిళ లకు అండగా ప్రభుత్వం**

జైనథ్, అక్టోబర్ 5 : మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో బతుకమ్మ చీరెలు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాగా లేకర్‌వాడ గ్రామానికి బ్రాహ్మం గారు ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయడంతో ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్యాం సుందర్, ఎంపీడీవో గజానన్‌రావ్, ఏపీఎం భగవాండ్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎదులాపురం : శిలఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న